జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 1 మార్చి 2025 www.prajajyothinews.com పేజీలు :10

అన్ని గ్రామ పంచాయతీ బోర్వెల్స్ వద్ద

# రీఛార్జ్ స్ట్రక్చర్ ఏర్పాటు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి):**కోదాడ డివిజన్లో ఏ ఒక్క ఇంటికి తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకిత భావంతో పనిచేయాలని, నీటి సరఫరా కోరకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం కోదాడ రెవెన్యూ





ఇంటర్ పరీక్షలకు

# ఏర్పాట్లు పూర్తి

- పరీక్ష రాయనున్న 28722 మంది విద్యార్థులు
- జిల్లా వ్యాప్తంగా 57 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:నల్గొండ జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి కి తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ అంశాలపై శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, కమిషనర్ ఆఫ్ పోలీస్, మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణ విషయమై చేసిన ఏర్పాట్ల పై ప్రభుత్వ ప్రధాన

# తీర్పు భద్రం..!

బ్యాలెట్ పెట్టెల్లో అభ్యర్థుల భవిత

ఓటెత్తిన గురువులు

93.57 శాతం పోలింగ్ నమోదు

వివరాలు 3లో..



## ఫిలిప్పీన్స్ కు బియ్యం ఎగుమతి ప్రారంభం...

- జాయింట్ కలెక్టర్ జెసి శ్రీనివాస్



వివరాలు 7లో..

## అనుమతి లేకుండా విధులకు గైరుహాజరైతే చర్యలు

-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక

-విధులకు దుమ్మా కొట్టిన మెడికల్ ఆఫీసర్ కు షోకాజు నోటీసు

-రెండు రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశం

- అక్కెనపల్లి పిహెచ్సి ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

వివరాలు 4లో..



ఆత్మరక్షణకు శారీరక మానసిక దృఢత్వానికి

# కరాటే దోహదం చేస్తుంది...!

-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, సినీ హీరో సుమన్

శిక్షణ పొందిన వారికి బెల్టులు సర్టిఫికెట్లు అందజేత

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 28,( ప్రజాజ్యోతి ):** ఆత్మరక్షణకు, శారీరక మానసిక దృఢత్వానికి కరాటే లాంటి పోరాట విద్యలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ), సీనియర్ సినిమా హీరో సుమన్ లు అన్నారు. శుక్రవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్ లో డివిజన్ వ్యాప్తంగా కరాటే విద్య నేర్చుకున్న విద్యార్థులకు సుమన్ షోటో ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో బెల్టులు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో



వివరాలు 7లో..

## ఎస్ పి ఆర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**నకిరేకల్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ పట్టణంలోని ఎస్పీఆర్ హైస్కూల్లో శుక్రవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులంతా వివిధ రకాల ప్రాజెక్టుల చార్టులను ప్రదర్శించడం జరిగింది. అంతకుముందు సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. కన్నయ్య గౌడ్, అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మేధస్సును వెలికితీయాలి

**- గౌతమి పాఠశాల కరస్పాండెంట్ రావుల జంగయ్య**
**- ఘనంగా గౌతమి హైస్కూల్లో సైన్స్ డే**



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**విద్యార్థులలో దాగివున్న సాంకేతిక విజ్ఞానాన్ని మేధస్సును వెలికితీసి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్ది దేశ ప్రగతికి వినియోగించాలని గౌతమి పాఠశాల కరస్పాండెంట్ రావుల జంగయ్య ఆకాంక్షించారు. పట్టణ కేంద్రంలోని గౌతమి హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ ఎక్స్పరిమెంట్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా రోబో, బ్లడ్ సర్క్యులేటరీ సిస్టం, వాటర్ సైకిల్ ,అనిమల్ సెల్ ,యునామి సెల్, ప్లాంట్ సెల్ ,హెయిర్ పొల్యూషన్, ఫోటోరియస్నేసిస్, న్యూరాన్, సోలార్ సిస్టం, బయోడైవర్సిటీ, నేషనల్ పార్క్, స్టైల్ ఆఫ్ లార్వా, మంకీ గన్, మైక్రోస్కోప్, ఎర్త్ క్వేక్ అలారం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ప్రదర్శించడం జరిగింది. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ రావుల జంగయ్య ఉత్తమ సైన్స్ ఎక్స్పరిమెంట్ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్బంగా మసీదుల వద్ద శానిటేషన్ పనులు నిర్వహించాలి

**- మాజీ కౌన్సిలర్ లయీక్ అహ్మద్**



**భువనగిరి,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**వచ్చే నెల 2వ తేదీ నుండి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని ప్రత్యేకంగా భువనగిరి పట్టణం లోని అన్ని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మసీదుల వద్ద స్మశాన వాటికల వద్ద శానిటేషన్,పను లు నిర్వహించి మరియు నీళ్ల వసతి తో పాటు వీధి దీపాలు, ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది పవిత్రమైన రంజాన్ మాసం కాబట్టి అన్ని మసీదుల వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేసి శానిటేషన్ పనులు కల్పించాలని మరియు ప్రతిరోజూ నల్ల నీళ్లు వచ్చే విధంగా చూడాలని కమిషనర్ ను కోరడం జరిగిందని అన్నారు. సానుకూలంగా స్పందించిన కమిష నర్ రంజాన్ లో ముస్లిం మైనారిటీ లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుం డా అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు ఎండీ, మన్సూర్,ఎండీ జబ్బార్,ఎండీ అజీమ్ ఖాన్ ఎండీ సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ తోనే సమాజాభివృద్ధి

**నకిరేకల్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**సైన్స్ తోనే సమాజాభివృద్ధి జరుగుతుందని మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తాటికల్ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన శాస్త్రంతోనే మానవ వికాసం సాధ్యమవుతుందన్నారు. మూఢనమ్మకాలను దూరం చేస్తుందని ఆయన తెలిపారు. పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు పదుంగ తిరుమలయ్య, నర్రా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులచే నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకున్నట్లయితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. సందర్భంగా పాఠశాల విద్యార్థులు రూపొందించిన పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఏడవ తరగతి విద్యార్థి డి. శ్రీనివాస్ యాంత్రిక శక్తితో ఫ్యాన్ నడిపించుట, పి. రోహిత్ పీడనంతో జెసిబి పనిచేయు విధానం, పి. ఎబినైజర్ గాలిపీడనం తో నీటిని తోడు విధానం, మన్నెం జయంత్ తక్కువ ఖర్చుతో మైక్రోస్కోప్ తయారీ విధానం, జి. భాను ప్రసాద్ అగ్నిపర్వతం పేలుతున్న విధానం, పి నీల్ కుమార్ సహజ సిద్ధమైన వాటర్ ఫిల్టర్, ఏడుకొండ లోకేష్ ఊపిరితిత్తుల పని విధానాన్ని ప్రదర్శన ద్వారా చూపించారు. షామిలి, మే డే శశివర్ధన్ ఏటీఎం పని విధానం, మొగిలి సిద్ధార్థ మండడానికి ఆక్సిజన్ అవసరం అని తెలిపే ప్రయోగం, కే. శ్రావ్య ఔషధ మొక్కలు ప్రదర్శన, సిహెచ్. నందిని మంట మండే విధానం మొదలైన అంశాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న, మోసంగి హరీష్, చంద్ర మార్త రాములు, సాగర్ల సత్తయ్య, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు

**-సైన్స్ జగతికి మూలం ,సైన్స్ లేక సాగదు కాలం**
**- మొబైల్ ల్యాబ్, సైన్స్ క్విజ్ సైన్స్ రంగోలి బ్యాలెన్స్ డైట్ దృష్టి దోషాలు స్కిట్స్ ప్రదర్శనలు**




**కోదాడ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** వికసిత్ భారత్ కోసం విద్యార్థి దశ నుండి శాస్త్రీయ జ్ఞానం పెంపొందించుకోవాలి..కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్. అన్నారు. శుక్రవారం నాడు పీఎం శ్రీ బాయ్స్ హై స్కూల్ కోద ాడ యందు జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోదాడ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీ ఫ్ పాల్గొని మాట్లాడినారు. వికసిత్ భారత్ కోసం ప్రపంచ స్థాయిలో భారతీయ యువత విద్యార్థి దశ నుండే విజ్ఞానాన్ని పెంపొందించుకొని సైన్సు అండ్ ఇన్నోవేషన్స్ లో నాయకత్వం వహించాలనీ కోరారు. రామన్ ఎఫెక్ట్ ను కనుగొ న్న సర్ సివి రామన్ ఫోటోకి పూల దండలు తో ఘనంగా నివాళులర్పిం చారు. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, సువెన్ ఫార్మా ఇనిస్ట్యూట్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంచార విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల వాహనం ద్వారా ఏర్పాటుచేసిన ప్రయోగదీపికలను, సైన్స్ ప్రదర్శనలను సందర్శించి నారు. వివిధ సైన్సు బొమ్మలకు సంబంధించిన చిత్రపటాలను రంగురంగుల ముగ్గులతో సైన్స్ రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించటాన్ని, సైన్స్ క్విజ్ కార్యక్రమం ఏర్పాటును అభినందించారు. విజ్ఞాన శాస్త్ర విషయాలను తెలియజేస్తూ నృత్యాలు,పాట లు,బ్యాలెన్స్ డైట్, దృష్టి దోషం స్కిట్, సైన్స్ ఎగ్జిబిట్స్ గైడ్ స్టూడెంట్స్ వివరణ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, సీనియర్ ఉపాధ్యాయురాలు వి. మీనాక్షి సైన్సు ఉపాధ్యాయులు ఈ శ్రీనివాసరెడ్డి, డి. లింగయ్య అశోక్ గౌడ్, హేమలత, కళ్యాణి, రాణి, మొబైల్ సైన్స్ ల్యాబ్ సిబ్బంది వీరేష్, వెంకటేశ్వర్లు, స్వరూప, గురవయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# సిపిఎం జిల్లా బహిరంగ సభను జయప్రదం చేయండి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)** మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో మార్చి 1, 2 తేదీల్లో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను, బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున మండలం లోని పిల్లాయిపల్లి గ్రామంలో క్లాసులను, బహిరంగ సభను జయప్రదం చేయాలని కరపత్రము పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భువనగిరి డివిజన్ మాజీ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు అందెల జ్యోతి, గ్రామ సభ్యులు పగిళ్ల లావణ్య, పగిళ్ల గంగారెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, అశోక్, బాతుక బిక్షపతి, కాగు నర్సింహ, కంజర్ల అశోక్ గ్రామ ప్రజలు రంగయ్య, యాదయ్య, భూపాల్ రెడ్డి,బాబు, నర్సింహ, యాదయ్య, ఎల్లయ్య, సత్తయ్య , మల్లయ్య, కిష్టయ్య, నర్సమ్మ, బాలమ్మ, నాగమణి, మనోహర తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సైన్స్ దినోత్సవ వేడుకలు ..

**నడిగూడెం, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి:**జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో పలు ప్రయోగాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. రాకెట్ ప్రయోగము తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణము పర్వతాల నమూనా, వాటర్ సైకిల్ ,గ్యాస్ కట్టర్ వంటి ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, బుస్స మహేష్, ప్రిన్సిపల్ బుస్సా సులోచన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి విద్యార్థి తమలో ఉన్న వినూత్నమైన ఆలోచనలను కార్యరూపంలో ఉంచాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు రమ్య, సైదులు, వీరయ్య, రాంబాబు, హర్ష, లక్ష్మి , రజియా, నాగమణి, త్రివేణి ,వైదేహి పాల్గొన్నారు.



# గీత కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటాం

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కల్లు గీత కార్మికుల సంఘం జిల్లా నాయకులు

**తుంగతుర్తి, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి):**కల్లుగీత వృత్తిలో కొనసాగుతూ ప్రమాదాలకు గురై మృతి చెందే కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సూర్యపేట జిల్లా కార్యదర్శి మడ్డీ అంజిబాబు అన్నారు. మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాస్తు తాటిచెట్టు పై నుండి పడి మృతి చెందిన చింతకుంట్ల యాకయ్య అనే గీత కార్మికుడి కుటుంబాన్ని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు శుక్రవారం మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామరి ్శంచి అన్ని విధాల అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసానిచ్చా రు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేద కుటుంబానికి చెందిన దళిత గీత కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయానికి కార్మిక సంఘం నుండి కృషి చేస్తామని తెలిపారు.కుటుంబ జీవనోపాధి కొరకు గీత



వృత్తిపై ఆధారపడి జీవిస్తూ వృత్తిలో భాగంగా ప్రమాదానికి గురై మరణించే కార్మికుల కుటుంబాలకు బీసీ కార్పొరేషన్ నుండి రూ.25000 వేలు మరియు ప్రభుత్వం నుండి గీత కార్మికులకు 10 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్, సొసైటీ అధ్యక్షుడు గుండాల రామస్వామి, గ్రామస్తులు జోగునురి దేవరాజ్, చింతకుంట్ల వెంకన్న తదితరులు ఉన్నారు.

# తీర్పు భద్రం..!

## బ్యాలెట్ పెట్టెల్లో అభ్యర్థుల భవిత

## ఓటెత్తిన గురువులు

## 93.57 శాతం పోలింగ్ నమోదు



**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. 12 జిల్లాల్లో 200 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 25797 మంది ఓటర్లకు 24139 మంది గురువులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గురువారం సాయంత్రం 4 గంటల వరకు 93.55 శాతం పోలింగ్ నమోదు కాగా కొన్ని జిల్లాలలో క్యూలైన్లో ఉన్న వారికి కూడా ఓటు వేసే అవకాశం కల్పించారు. దీంతో 12 జిల్లాల్లో కలిపి 93.57 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 984 మంది ఓటర్లకు 950 మంది ఓట్లు వేశారు. 96.54 శాతం, అత్యల్పంగా హనుమకొండ జిల్లాలో 5215 మంది ఓటర్లకు 4780 మంది ఓటేశారు.91.66 శాతంగా నమోదయింది.

**అర్ధరాత్రి స్ట్రాంగ్ రూమ్ కి చేరిన బ్యాలెట్ బాక్సులు...**

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిధిలోని బాక్సులను గురువారం అర్ధరాత్రి ఆర్జాలబావి సమీపంలోని గోదాము వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచారు. వాటిని శుక్రవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఆర్వో, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఎమ్మె ల్సీ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను భద్రపరిచిన గోదాముకు కలెక్టర్ సీల్ వేయించారు. ఈ ఎన్నికల పోటీలో 19 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. కాగా మార్చి 3న లెక్కింపు ప్రక్రియ మొదలయ్యే వరకు అభ్యర్థుల భవిష్యత్తు బ్యాలెట్ పెట్టెల్లో ఉన్నట్లే.




# వీరారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి.



**నడిగూడెం ,ఫిబ్రవరి28, ప్రజా జ్యోతి :** నడిగూడెం మండలం, రామాపురం వాసి, కోల్ ఇండియా డైరెక్టర్ బూత్కూరి వీరారెడ్డి, నడిగూడెం మాజీ సింగిల్ విండో చైర్మన్ కీర్తిశేషులు బూతుకూరి పెద్ద వెంకటరెడ్డి తల్లి గారైన సౌరమ్మ మృతి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. మృతురాలు సౌరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషులు బంధుమిత్రులు పాల్గొని సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో , ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు,వివిధ పార్టీల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకట్ రెడ్డి ,ఏపూరి సుధీర్ , సింగిల్ విండో చైర్మన్ కొల్లు రామారావు,మాజీ సింగిల్ విండో చైర్మన్ లు సురేష్ చలపతి, వెంకటేశ్వర్లు, చిన్నకోటిరెడ్డి, రమేష్ ప్రసాద్, కొండల్ రావు, పళ్ళనర్సిరెడ్డి, దేవ బత్తిని నాగార్జున రావు, మల్లేష్ యాదవ్ ,కామేష్ బాబు, పివి రావు, లాల్ మహమ్మద్, తదితరులు సౌరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఘనంగా టైలర్స్ దినోత్సవం...




**హాలియా,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి)** టైలర్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో శుక్రవారం టైలర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలిలో కుట్టు మిషన్ సృష్టికర్త విలియం హావెల్స్ చిత్రపటానికి టైలర్స్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ మనిషి శరీర ఆకృతికి తగ్గట్టుగా సమాజంలో గౌరవాన్ని, హుందాతనాన్ని పెంచేది కేవలం టైలర్స్ అన్న విషయం మరచిపోరాదన్నారు.ప్రభుత్వం టైలర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.50 సం లు దాటిన ప్రతీ కార్మికునికి పింఛన్, ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డం రమణయ్య, ఆదిముల్ల ఆంజనేయులు, సలహాదారులు గడ్డం కృష్ణ,సెక్రటరీ ముసిని యాదగిరి,కోశాధికారి రాము,బ్రహ్మచారి,శ్రీనివాస్ చారి,, చైతన్య నాయక్,జగన్నాథం తదితరులు పాల్గొన్నారు

# కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి



**నకిరేకల్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 2 న పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆందోళన నిర్వహించే ఎస్ఎఫ్ఐ పదోతరగతి విద్యార్థులకు కూడా ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు.భవిష్యత్తులో జరిగే పదో తరగతి విద్యార్థుల కామన్ పరీక్షలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంతో పరీక్షలను రాసి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ముసుకు రవీందర్ మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ రాసే విద్యార్థులు ముందుగా చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు జిల్లా నియోజకవర్గస్థాయిలో అందచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యవతి, రవీందర్, రామ కృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే.... రేపటి సైంటిస్టులు

**హాలియా,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి)** నేటి విద్యార్థులే రేపటి భావిభారత శాస్త్రవేత్తలని టైం స్కూల్ ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి అన్నారు.శుక్రవారం డాక్టర్ సి.వి.రామన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించి విద్యార్థులతో కలిసి తిలకించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి సైన్స్ ఎగ్జిబిషన్ లు ఎంతో తోడ్పడతాయని తెలిపారు.సైన్స్ పట్ల ప్రతి విద్యార్థి అవగాహనని పెంచుకోవాలని సూచించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో సృజనాత్మకతకు సైన్స్ దోహదపడుతుంది



**నకిరేకల్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్ ప్రదర్శనలు దోహదపడతాయని ఎంఈఓ ఎం. నాగయ్య చెప్పారు. నకిరేకల్ లోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. సైన్స్ ప్రదర్శనను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిస్టర్ లీనా ఆంటోనీ, సిస్టర్ సుజాత, సిస్టర్ హర్షిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ మండల అధ్యక్షుడిగా మీసాల చంటి



**పాలక వీడు, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి ):**సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం అధ్యక్షులు గా మీసాల చంటి నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ,ప్రధాన కార్యదర్శి జానకి రాములు సూచనల మేరకు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితు లైయిన చంటి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## కీతవారిగూడెన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి అఖిలపక్షాల డిమాండ్



**గరిడేపల్లి,ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):**సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంల ోని కీతవారిగూడెం సమీప ప్రాంతాలు కలుపుకుని కొత్త మండలంగా ప్రకటించా లని అఖిలపక్షాలు డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ చాంద్ మియా అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీతవారిగూడెం చుట్టూ 14 గ్రామ పంచాయతీలు,నాలుగు రెవెన్యూ గ్రామాలు,ఏడు ఎంపీటీసీ స్థానాలు కలిగి, గ్రామాలన్ని ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లికి వెళ్లడానికి ఇక్కడి ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని ఆయన తెలిపారు. 06-03-2025 రోజున కీతవారి గూడెం గ్రామ శ్రీ సత్యసాయి కళ్యాణ మండ పం లో అఖిల పక్షం సమావేశం నిర్వహించి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విన్నవించుకోవడం జరుగుతుందన్నారు.అఖిలపక్ష నాయకు లందరూ హాజరవ్వాలని కోరారు.ఈ సమావేశంలో కీత సోమయ్య, నర్సింగ్ వెంక టేశ్వర్లు, తుమ్మల సైదులు,పొలంపల్లి ఆనంద్ బాబు,నర్సింగ్ అంజయ్య,నాగ సైదులు,బాదే నర్సయ్య, బొల్లెపల్లి సైదులు,బొల్లెపల్లి శ్రీను,కోమట్రాజు నాగయ్య, బండారు సైదులు,బండారు బిక్షం,బండారు అంజయ్య, పిడమర్తి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ నియోజకవర్గ అధ్యక్షులుగా శివ నాయక్



**పాలక వీడు, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి ):**సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు గా పాలకవీడు మండలం బెట్టే తండ గ్రామానికి చెందిన ధీరావత్ శివ నాయక్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ,ప్రధాన కార్యదర్శి జానకి రాములు సూచనల మేరకు శు క్రవారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితు లైయి న శివ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతాని కి కృషి చేస్తానని అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# అన్ని గ్రామ పంచాయతీ బోర్వెల్స్ వద్ద రీఛార్జ్ స్ట్రక్చర్ ఏర్పాటు చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి):**కోదాడ డివిజన్లో ఏ ఒక్క ఇంటికి తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకిత భావంతో పనిచేయాలని, నీటి సరఫరా కోరకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. శుక్రవారం కోదాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో కోదాడ డివిజన్లో మంచినీటి సరఫరా పరిస్థితిపై ఎంపీడీవోలు ,ఎంపీఓవోలు, మున్సిపల్ కమిషనర్లు, రూరల్ వాటర్ సప్లై విభాగం ఈఈ, డిఇ లు, పంచాయతీ సెక్రటరీలు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు వేసవికాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితిలో నీటి సరఫరా కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. కోదాడ డివిజన్లోని మండల,గ్రామాలవారిగా నీటి సరఫరా కొరకు పైపులైన్లు లీకేజీలు, మరమ్మత్తులు, సరఫరా సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలాలలో అలాగే మున్సిపాలిటీలలో బోర్ల పనితీరును పరిశీలించాలని తప్పనిసరిగా క్లోరినేషన్ చేసిన తర్వాతనే నీటి సరఫరా జరపాలని తెలిపారు. ప్రతి మండలంలోని నీటి నిల్వలను, గ్రామాల వారీగా ట్యాంకులు యొక్క కెపాసిటీని అందుతున్న సరఫరాను కలెక్టర్ పంచాయతి సెక్రటరీలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా వాటర్ సప్లై అన్ని గ్రామాలకు మున్సిపల్టీలకు అందాలని, నీటి పంపిణీ ఓచ్చార్స్ ద్వారా జరగాలి, క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలి, సరఫరాలో ఎక్కడ లోపం లేకుండా చివరి ఇంటి వరకు నిరందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అవసరమైతే లోకల్ సోర్స్ ద్వారా త్రాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామాలలోని బోర్లను కూడా పరిశీలించి, వాటి నీటిని క్వాలిటీ చెక్ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీలో లేబర్ మొబిలైజేషన్ కోదాడ డివిజన్ చాలా తక్కువగా ఉందని, అన్ని గ్రామాలలో సుమారు 100 మంది కూలీలు పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ సెక్రటరీలు గ్రామంలో జరిగే అన్ని పనులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్ని పంచాయతీలలో గల బోర్వెల్స్ వద్ద నేటిని వృధా కాకుండా, బోర్ వెల్స్ వద్ద రీఛార్జి స్ట్రక్చర్స్ ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలలో జర్మినేషన్ సరిగా కనిపించడం లేదని చలవ పందిళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎంజిఎన్ఆర్జిఎస్ కింద చేపట్టిన సిసి రోడ్లు చేసేవారితో పంచాయతీ కార్యాలయాల్లో, అవసరమైన పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడం గొప్ప భాగ్యంగా భావించి పనిచేయాలని ఉద్యోగులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం ఇస్తే చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి మాత్రమే అందాలని రాష్ట్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సూర్యాపేట జిల్లా ముందుండాలని కలెక్టర్ తెలిపారు. మండలాలలో మోడల్ హౌస్ లో నిర్మాణం జరుగుతున్నవని వాటిని ఒకసారి అందరూ తప్పక పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. విధి నిర్వహణ ఎంత ముఖ్యమో ,కుటుంబ బాధ్యత కూడా అంతే ముఖ్యమని, ఉద్యోగులందరూ తప్పక హెల్మెట్ వాడాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో వివి అప్పారావు, ఆర్డీవో సూర్యనారాయణ, మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులు శ్రీనివాస్, అరుణాకర్ రెడ్డి, డిపిఓ నారాయణరెడ్డి, డిఎల్పిఓ యాదయ్య, తాసిల్దార్ వాజిద్,కోదాడ మున్సిపాలిటీ కమిషనర్ రమాదేవి, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, పాల్గొన్నారు.




# ఏవియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం





**నకిరేకల్, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)** నకిరేకల్ పట్టణంలోని ఏవియం పాఠశాలలో శుక్రవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులంతా వివిధ రకాల ప్రాజెక్టుల చార్టులను ప్రదర్శించడం జరిగింది. అంతకుముందు సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవియం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, ప్రిన్సిపల్ కందాల స్వప్న, అడ్మినిస్ట్రేటర్ శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి , నిమ్మల శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సరస్వతీ విద్యాలయం లో ఘనంగా సైన్స్ డే

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)** మొదటి భారతదేశ సైన్స్ నోబెల్ పురస్కార గ్రహీత సర్ సి వి రామన్ ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతాన్ని కనుగొన్నా సందర్భంగా సరస్వతీ విద్యాలయం పాఠశాలలో సుమారు 80 మంది చిన్నారులు విజ్ఞానాత్మక ప్రదర్శనలు ఇచ్చారు. ఇందులో భాగంగా చిన్నారుల అద్భుతమైన ప్రదర్శలను తిలకించడానికి ఇతర పాఠశాలల చిన్నారులు చూసి చిన్నారుల యొక్క నైపుణ్యాన్ని కొనియాడారు ..ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ జీవితంలో అలాంటి గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు .అలాగే విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యత మరియు దాని ఉపయోగాలను ప్రజలకు తెలియజేయడమే జాతీయ సైన్స్ యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య వైస్ ప్రిన్సిపల్ కొమిరిశెట్టి ఐలయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అనుమతి లేకుండా విధులకు గైరుహాజరైతే చర్యలు

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక**
**-విధులకు డుమ్మా కొట్టిన మెడికల్ ఆఫీసర్ కు షోకాజు నోటీసు**
**-రెండు రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశం**
**- అక్కెనపల్లి పిహెచ్సి ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**





**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:**నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం నార్కెట్ పల్లి మండలం, అక్కనపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, మందుల స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరూధిని ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా, సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరైనట్లు సిబ్బంది ద్వారా ఆమె నిర్ధారించుకున్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎవరు విధులకు గైర్ హాజరు కావద్దని జిల్లా యంత్రాంగం పదేపదే అధికారులు, సిబ్బందికి తెలియజేస్తున్నప్పటికీ డాక్టర్ వరూధిని ఉన్నతాధికారుల అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం లేకుండా, ఎలాంటి సెలవు పెట్టకుండా విదులకు గైర్హాజరు కావడం ఆమెకు విధుల పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నదని, అందువల్ల ఆమెపై క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వరూధినికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. **సిబ్బందితో మాట్లాడుతూ...**పిహెచ్సి సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, తదితరులకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మందుల స్టాక్ రిజిస్టర్ను తనిఖీ సందర్భంగా ఎలాంటి మందులు ఇస్తున్నారని? చికిత్స ఎలా చేస్తున్నారని? స్టాఫ్ నర్స్, తదితరుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న చికిత్స, వారి పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు, అలాగే చిన్న పిల్లలకు ఇచ్చే టీకాలు, తదితర వివరాలను అడిగారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా మంచి సేవలు అందించాలని, అందరిని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. సమస్యాత్మక కేసులు వచ్చినట్లయితే నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి పంపించాలని సూచించారు.

**ప్రిన్సిపల్ పై ఆగ్రహం...**

అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం చిన్న నారాయణపురం లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల హాస్టల్ కిచెన్ ను, స్టోర్ ను, అలాగే వంట సరుకులు, కూరగాయలు, పప్పు దినుసులు అన్నిటిని పరిశీలించారు. వంటగది శుభ్రంగా లేకపోవడంపై ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి వంటగది అపరిశుభ్రంగా ఉన్నట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి ప్రశ్న, జవాబుల ద్వారా విద్య సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థినిలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. కాగా తమ కళాశాల హాస్టల్ కు పక్కా భవనాన్ని మంజూరు చేయాలని ప్రిన్సిపల్, సిబ్బంది జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేయగా పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంకట్ నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా గాంధీజీ లో జాతీయ సైన్స్ దినోత్సవం

**- సైన్స్ తోనే దేశం అభివృద్ధి జరుగుతుంది...**
**- ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు...**



**చండూరు,ఫిబ్రవరి,28(ప్రజా జ్యోతి):**సైన్స్ తోనే దేశం అభివృద్ధి జరుగుతుందని, విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొని సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు పలు విధాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. అలాగే విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడతుందని అన్నారు. ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా, ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసిన వ్యక్తుల్లో సర్ సివి రామన్ అగ్రగణ్యుడ`ని అన్నారు. రామన్ ఎఫెక్ట్ గౌరవార్థం ఫిబ్రవరి 28వ తేదీన భారతదేశ మొత్తం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటుందని తెలిపారు. 1930వ సంవత్సరంలో నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ అని, ఆయన సైన్స్ కు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని 1954 సంవత్సరంలో భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించిందని తెలిపారు. తదనంతరం సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించిన విద్యార్థులకు, క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.2

## జూకంటి ఇవాన్షిక జన్మదినం సందర్భంగా పలకలు పంపిణీ

**రాజాపేట ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** సామాజిక ఉద్యమకారుడు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ కూతురు ఉద్యమ అలియాస్ ఇవాన్షిక 3వ, జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పారుపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పలకలు,స్వీట్లు పంపిణీ చేసారు .ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో పుట్టినరోజుల పేరిట విచ్చలవిడిగా వృధా ఖర్చు చేసే బదులు పేద వర్గాలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తన కూతురు జన్మదినం సందర్భంగా వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన వివిధ వర్గాల పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి ఆదరాభిమానాలు ఎప్పటికీ కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నేత కడారి శ్రీకాంత్ రెడ్డి, అంగన్వాడి టీచర్ ఆర్. నిర్మల, అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు.




## రఘు కుటుంబాన్ని పరామర్శించిన, ఎంజెఎఫ్ జాతీయ అధ్యక్షుడు దాసు



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పడిశాల రఘు ఇటీవల మృతి చెందడంతో.. శుక్రవారం రఘు నివాసానికి చేరుకొని రఘు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాదిగ జర్నలిస్టుల జాతీయ అధ్యక్షుడు దాసు మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల తరఫున ముందుండి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాడని అలాగే మాదిగ జర్నలిస్టులకు రాష్ట్ర నాయకుడిగా ఎన్నో సేవలందించారంటూ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రఘు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. పడిశాల రఘు మృతి పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవసాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారని తెలిపారు. రఘు కుటుంబాన్ని పరామర్శించేందుకు మంద క్రిష్ణ మాదిగ కూడా సిద్ధంగా ఉన్నారని త్వరలోనే రఘు కుటుంబాన్ని పరామర్శిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టులు మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు నాయకులందరూ రఘు కుటుంబానికి అండగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు కోట రాంబాబు, బంక వెంకట్ రత్నం, పిడమర్తి గాంధీ, జిల్లా నాయకులు బొంగారాల మట్టయ్య, తోటపల్లి నాగరాజు, రవీందర్ , నియోజకవర్గ నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్,సత్యరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా అరికట్టాలంటూ తహాశీల్దార్ కు వినతి పత్రం .సిపిఐ




**రాజపేట, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**రాజాపేట మండలంలో అక్రమ ఇసుక రవాణా ను అరికట్టాలని సిపిఐ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ వెంకటేశ్వరు రెడ్డి కీ వినతిపత్రం ను సిపిఐ బృందం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం మాట్లాడుతూ బేగంపేట వాగు నుండి అక్రమంగా జెసిబి ల ద్వారా తరలిస్తున్న ఇసుక మాఫియాను తక్షణమే అరికట్టాలని సిపిఐ పార్టీ తరపున డిమాండ్ చేశారు. రోజు ఉదయం 6 గంటల సమయంలో రాజాపేట పోలీసు స్టేషన్ ముందు నుండి యదేచ్ఛగా ఇసుక తరలిస్తున్న ఎ అధికారులకు కనబడుతూ లేదని అన్నారు.అక్రమ పరిమిషన్ ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని త హసీల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి ని కోరారు. అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని రాజపేట ఎస్ఐ ని కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ బేగంపేట కార్యదర్శి మూల హరినాథ్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూలపోచయ రైతు సంఘం మండల అధ్యక్షుడు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భోజనం రుచి చూసిన ఆర్ఐ వెంకట్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను ఆర్ఐ వెంకట్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల మధ్యాహ్న భోజన వసతులను పాఠశాల ప్రాంగణంను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు మద్యాహ్నం అందించే భోజనం స్వయంగా విద్యార్థులతో కలిసి ఆర్ఐ వెంకట్ రెడ్డి రుచి చూసి వంటలను పరిశీలించారు. అలాగె పాఠశాల వసతులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.

## 30 సంవత్సరాలుగా ఆర్టీసీలో సత్యనారాయణ సేవలు అభినందనీయం



**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**కోదాడ పట్టణ వాసి అయినపత్తిపాక జనార్ధన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) లో గత 30 సంవత్సరాలుగా పత్తిపాక సత్యనారాయణ నిజాయితీగా అంకిత భావంతో విధులు నిర్వర్తించారాని డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యరావు తో పాటు పలువురు సంఘ నేతలు ఉద్యోగులు తెలిపారు. శుక్రవారం విజయవాడలోని విద్యాధరపురం బస్ డిపోలో ఉద్యోగ విరమణ పొందిన పత్తిపాక సత్యనారాయణ, లక్ష్మీ దంపతుల కు ఏర్పాటు చేసిన అభినందన సన్మాన కార్యక్రమంలో వారిని ఘనంగా సన్మానించి మాట్లాడారు 30 సంవత్సరాల క్రితం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సత్యనారాయణ మెకానిక్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారని ఏ రోజు కూడా విధులకు హాజరు కాకుండా ఉండేవారు కాదని తోటి ఉద్యోగస్తులకు ఆదర్శంగా ఉండేవారు అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు ఆయనను శాలువతో సన్మానించి ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**:కోదాడ,జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్లో సైన్స్ ఎక్స్పో 2025 నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని,ఏఈ జీవన్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సృష్టిలో ప్రతిదీ సైన్స్ ద్వారానే ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు రాబోయే రోజులలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత ఎంతో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం మురళీకృష్ణ,ఆర్ఐ దండా వెంకటయ్య, ప్రిన్సిపల్స్ గోపాలస్వామి,వీరారెడ్డి,ప్రశా ంతి,డీన్,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత చికెన్ మేళాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు,ఏవి కిరణ్

**ఉచిత చికెన్ మేళా. ఎగబడిన జనం.**
**ఐదు నిమిషాల్లో 170 కిలోల చికెన్ ఫ్రై.1000 బాయిల్డ్ ఎగ్స్ ఖతం.**
**నిర్భయంగా చికెన్ తినండి బర్డ్ ఫ్లూ లేదు**





**భువనగిరి,ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి)**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్,ఎదురుగ బాబా చికెన్ మార్కెట్ వారి వెంకాబ్ చికెన్,ఆధ్వర్యంలో ఉచిత చికెన్ మరియు ఎగ్ స్నాక్స్ మేళ అబ్దుల్ మన్నన్ సన్స్ వారు, నిర్వహించారు. ఈ ఉచిత చికెన్ మేళా లో ముఖ్య అతిథులు గా బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కాంగ్రెస్,పార్టీ యాదాద్రి జిల్లా యువ నాయకులు ఇల్యాస్ మొహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చికెన్ షాప్ యాజమాన్యాలు.మాట్లాడతూమన ,తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి బర్డ్ బ్లూ వంటి రోగాలు,ఎలాంటివి రావడం లేదని చెప్పడానికి నిదర్శనంగా శుక్రవారం రోజు బాబా చికెన్ మార్కెట్,వారి ఉచిత చికెన్ ఎగ్ స్నాక్స్ ఆధ్వర్యంలో ఉచిత చికెన్ ఎగ్ స్నాక్స్ మేళా నిర్వహించడం జరిగిం దన్నారు. భువనగిరి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు,ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం సద్వినియోగం చేసుకున్నందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముఖ్య అతిధులుగా విచ్చేసిన కిరణ్ కుమార్,ఇల్యాస్ మొహమ్మద్ మాట్లాడుతూ చికెన్ ను సుమారు,70 నుంచి 80 డిగ్రీల ఉష్ణోగ్రతలో వేడి చేసుకుని తింటే బాగుం టుం దని,అలాగే వచ్చేది ముస్లింల పండుగ రంజాన్,పండుగ,నేపథ్యంలో ఇలాంటి పుకార్లు ఎవరూ నమ్మవద్దని రంజాన్ అంటేనే హలిమ్ అని పెట్టింది పేరు అలాంటి హలీంనుముస్లింలతో పాటు హిందువులు,కూడా ఎలాంటి భయం లేకుండా చాలా ఎక్కువమంది తీసుకుం టారని చికెన్ తినడం వలన ఎలాంటి రోగాలు రావన్నారు. అదే విధంగా మనమందరం మత బేధభిప్రాయం లేకుండ కులాలు,మతాలు పక్కన పెట్టి అందరం కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా,గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి,కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షులు మంగ ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కదువు సోమయ్య,తంగేళ్లపల్లి రవి కుమార్ మాజీ కౌన్సిలర్ సలావుద్దీన్ బి ఆర్ ఎస్ జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి,అధ్యక్షుడు కొలుపుల అమరేందర్,బి ఆర్ ఎస్ మైనారిటీ,నాయకులు అమిర్ అలీ ఎండీ అంజద్,మస్జీదె ఖుభ ఫాతిమా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖలీల్ ఖాన్ మైనార్టీ నాయకులు షేక్ మీరా భాయ్,ఎండీ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# బేషుగ్గా కులగణన సర్వే... అధికారుల పనితనం బావుంది...!

**- ప్రభుత్వ పథకాల అమలుకు కులగణన ప్రాతిపదికగా ఉంటుంది...!!**
**- బిసి కమీషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 28,( ప్రజాజ్యోతి )**: ప్రభుత్వ పథకాల అమలుకు సర్వే ప్రామాణికమవుతుందని బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్ అన్నారు. శుక్రవారం సమగ్ర సర్వే, కులగణన సర్వే విధివిధానాలను పరిశీలించేందుకు మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన సర్వే జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కార్యాలయం సామాగ్రి రూములో భద్రపరిచిన సర్వే రిపోర్టులను తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో 56 రోజులపాటు కులగలను సర్వే జరిగిందని కానీ కొందరు పాల్గొనలేదని అన్నారు. సమగ్ర సర్వే నిష్పక్షపాతంగా, పారదర్శకంగా చేపట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నెల 14 నుండి 28 వరకు తిరిగి సర్వే కొనసాగించిందని తెలిపారు. శుక్రవారం నాటితో సర్వే పూర్తయిందని, అయినప్పటికీ ఎవరన్నా సర్వేలో పాల్గొనని వారు ఉంటే తిరిగి వారి దరఖాస్తును తీసుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన సర్వే రిపోర్టును అన్ని శాఖలకు పంపించడం జరుగుతుందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు, వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికకు ఈ సర్వే ప్రామాణికం కానున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల నుండి ఎలాంటి సర్టిఫికెట్లు పొందాలన్నా సర్వే ఆధారంగా ధృవీకరణ సులభతరమవుతుందన్నారు. మిర్యాలగూడలో సమగ్ర సర్వేను పటిష్టంగా చేపట్టిన పలు శాఖల అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఎప్పటికప్పుడు వాటిని ఆన్ లైన్ లో నమోదు చేసి చాలా పకడ్బందీగా సర్వే పూర్తి చేయటం అధికారుల పనితీరుకు అద్దం పడుతుందన్నారు. కమిషన్ సభ్యుడు సురేందర్ మిర్యాలగూడ వాసి కావడంతో బీసీ సంఘాల నాయకులు, పాత్రికేయుల ు, స్థానిక పెద్దలు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో బీసీ కమిషన్ ఈడి ఎస్తేరు ,మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్, మిర్యాలగూడ తహసిల్దార్ కె. హరిబాబు, ఎంపీడీవో శేషగిరి శర్మ, మెప్మా అధికారి బక్కయ్య, మున్సిపల్ డి ఈ వెంకటయ్య, టిఫివో సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ...

**హాలియా,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి)** వార్షిక పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాలియా పట్టణంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో శుక్రవారం కుకడాల రాములమ్మ జ్ఞాపకార్థం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి సిఐ ఆర్కేపల్లి ఆంజనేయులు చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కష్టపడి చదివి పబ్లిక్ పరీక్షల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీ శ్లోక స్కూల్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ కుకడాల ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు కుకడాల హైమావతి,మజ్జిగ అశోక్ రెడ్డి, చలమలవెంకట్ రెడ్డి,ఎడవల్లి సుధారాణి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఫిలిప్పీన్స్ కు బియ్యం ఎగుమతి ప్రారంభం...

## - జాయింట్ కలెక్టర్ జెసి శ్రీనివాస్





**హాలియా,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి)** వాణిజ్య ఒప్పందాల్లో భాగంగా పిలిపిన్స్ దేశానికి తెలంగాణ ప్రాంతంలోని హాలియా వజ్రతేజ రైస్ క్లస్టర్ నుండి బియ్యం ఎగుమతిని ప్రారంభించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం సాయంత్రం ఆయన వజ్రతేజ రైస్ క్లస్టర్ లో ఎగుమతి చేసే బియ్యం నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిలిప్పీన్స్ దేశానికి ఐదు శాతం బ్రోకెన్ తో బియ్యం ఎగుమతి చేస్తున్నట్లు పేర్కొన్నారు.వజ్ర తేజ రైస్ క్లస్టర్ లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా నాణ్యతతో కూడిన బియ్యాన్ని ఎగుమతి చేయడం హర్షనీయమన్నారు.2023-24 యాసంగి లో మిల్లర్లకు 80,769 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అందజేశామని అందులో భాగంగా 1906 ఏసీకే ల సిఎంఆర్ బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉండగా 1594 ఏసీకే బియ్యాన్ని డెలివరీ చేశారని తెలిపారు మిగిలిన 312 ఏసీకేల బియ్యాన్ని జిల్లాలోని మిల్లర్లు ఇవ్వాల్సి ఉందన్నారు.ఇట్టి బియ్యాన్ని మార్చి 17 లోపు డెలివరీ చేయాలని లేనట్లయితే అట్టి మిల్లర్లపై చర్యలు తీసుకుంటామన్నారు.దీంతోపాటు 2024-25 మనకరం బియ్యం డెలివరీ కూడా వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు డిఎం హరీష్ మిల్లర్స్ జిల్లా గౌరవ అధ్యక్షుడు యాదగిరి డిటి ముక్తార్ తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన.. ములకలపల్లి రాములు



**అనంతగిరి పిబ్రవరి 27( ప్రజా జ్యోతి)** ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించటం సరైంది కాదని ఎన్నికల్లో ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జుట్టుకొండ వీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 మాసాలు పూర్తయినప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన ఏ ఒక్క వాగ్దానం అమలు జరగలేదని అన్నారు. ప్రజా పాలన పేరుతో ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా కూలీలకు ఆత్మీయ భరోసా ఇలాంటి పథకాలు ప్రకటించిన నేటికీ అమలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పథకాలు ఊరుకొక కోడి ఇంటికొక ఈక లాగా ఉందని ఎదవ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు జరపాలని డిమాండ్ చేశారు జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోతున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోవటం లేదని అన్నారు. గ్రామాలలో కూలీలకు ఉపాధి పథకం వెంటనే ప్రారంభించి వలసలు నివారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, మండల కమిటీ సభ్యులు సాదే కోటేశ్వరరావు,కొండమడుగుల వెంకటేశ్వర్లు,వెంపటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు శారీరక మానసిక దృఢత్వానికి కరాటే దోహదం చేస్తుంది...!

## -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, సినీ హీరో సుమన్

## - శిక్షణ పొందిన వారికి బెల్టులు సర్టిఫికెట్లు అందజేత





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 28,( ప్రజాజ్యోతి ):** ఆత్మరక్షణకు, శారీరక మానసిక దృఢత్వానికి కరాటే లాంటి పోరాట విద్యలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ), సీనియర్ సినిమా హీరో సుమన్ లు అన్నారు. శుక్రవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్ లో డివిజన్ వ్యాప్తంగా కరాటే విద్య నేర్చుకున్న విద్యార్థులకు సుమన్ షోటో ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో బెల్టులు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రోజురోజుకీ ఆడపిల్లలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని, కరాటే లాంటి పోరాట విద్యల ద్వారా తమను తాము రక్షించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి పోరాట విద్యలలో శిక్షణ ఇస్తూ విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపుతున్న కరాటే శిక్షకులు బూడిద సైదులు, బానోత్ రామకృష్ణ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# శ్రీ బసవ లింగేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధ దేవాలయం శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ బసవ లింగేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు శుక్రవారం రోజున ఘనంగా ఉత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి ఉత్సవ కమిటీ సభ్యులచే ఉదయం గణపతి పూజా, పుణ్యావాచము, ధ్వజారోహణం, పుట్టబంగారం, రుద్రాభిషేకం, నైవేద్య నివేదన, మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఏనుగు మహిపల్ రెడ్డి ధర్మకర్తలు వనం లక్ష్మణ్ కర్నాటి పురుషోత్తం సిద్దగోని మహేష్ నోముల యాదిరెడ్డి మైసగోని మహేష్ కొండమడుగు చంద్రయ్య కప్పల ప్రేమ్ కుమార్ జింకల జయసూర్య గాజుల కళావతి ఒంటెద్దు యాదయ్య కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది - సీఐ రజిత రెడ్డి



**చింతలపాలెం ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :** క్రీడలతో క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని సీఐ రజిత రెడ్డి అన్నారు. చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్నటువంటి రెండు రాష్ట్రాల తెలుగు కబడ్డీ పోటీలను కోదాడ సిఐ రజిత రెడ్డి, ఎస్సై అంతి రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ వాతావరణంలో నిర్వహించే క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. క్రీడలపై ప్రతి ఒక్కరూ ఆసక్తిని పెంచుకోవాలన్నారు. క్రీడల్లో మెరుగ్గా రాణించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత్రియాల గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన మండల అధికారులు.



**మునగాల ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):-**మునగాల మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మునగాల మండల అధికారులు పరిశీలించి, విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని స్వయంగా తిని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని వసతి గృహ నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, వసతి గృహ వార్డెన్, కుక్కులు పాల్గొన్నారు.

## వాసవి సీనియర్ సిటిజన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మునగాల ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):-** వాసవి సీనియర్ సిటిజన్స్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు చింత వెంకన్న మాతృమూర్తి అనంతలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె వర్ధంతి సందర్భంగా ముకుందాపురం లోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమము చేపట్టనైనది. వృద్ధాశ్రమంలో అనాథలు భోజనం చేసేటప్పుడు చెట్ల యొక్క ఆకులు పడుతున్నాయని ఆలోచించి 5000/- విలువగల షాడో గ్రీన్ కార్పెట్ వృద్ధాశ్రమానికి ఇవ్వనైనది. గుడుగుంట్ల గురువమ్మ గారి దాతృత్వంలో అందరికీ అరటి పండ్లు పంచనైనదిలిఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతా వెంకన్న, కార్యదర్శి గుండా అశోక్, ఐపిసి గుడుగుంట్ల విద్యాసాగర్, క్యాబినెట్ సెక్రెటరీ బికుమల్ల కృష్ణ, రీజియన్ చైర్మన్ గుమ్మడి వెల్లి శ్యాంసుందర్, జోన్ చైర్మన్ గుమ్మడవెల్లి శ్రీకాంత్, గౌరవ సలహాదారులు కందిబండ సూరయ్య, అక్కెనపల్లి సత్యనారాయణ, గుడుగుంట్ల లక్ష్మి, టాస్కా అధ్యక్షులు ఆరే రామకృష్ణారెడ్డి ఇంకా ఇతర సభ్యులు పాల్గొన్నారు

## విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలి

### -మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.జె.ప్రసన్న కుమారి





**గరిడేపల్లి,ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):** విద్యార్థులు శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా,జె.ప్రసన్న కుమారి అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.సివీ రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహద పడిందని,శాస్త్రీయ దృక్పథం ప్రతి ఒక్కరిలో పెంపొందించుకోవాలి,ప్రశ్నించటం ద్వారా విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని సూచించారు.విద్యార్థులకు సైన్స్ రంగోలి,క్విజ్ పోటీలను నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.నర్సరీ నుంచి పదవ తరగతి విద్యార్థులు సైన్స్ డేలో అన్ని సబ్జెక్టుల నుంచి వివిధ నమూ నాలు ప్రదర్శించారు.ఇందులో స్వచ్ఛ భారత్,క్షేత్రగణిత, జానపద కళలు మొదలగు మోడల్స్ ఎగ్జిబిషన్లను నిర్వహించారు.సైన్స్ ఫెయిర్ ( %వాఎఱవవఅఎవ ఖీఱఅతీ% ) నిర్వహించి విద్యార్థులకు సైన్స్ గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు శ్రావణ్ కుమార్, శైలజ,విష్ణువర్ధన్, అనిల్,ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు.



**మునగాల ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలో ఫిబ్రవరి 28 టైలర్స్ డే కావడంతో మండల కేంద్రంలోని టైలర్స్ టైలర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. టైలర్స్ డే సందర్భంగా సీనియర్ ట్రైలర్లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రైలర్లు జానీ, పరశురాములు, సైదా, రామారావు, తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి శ్రీ సంతోషిమాత దేవాలయంలో జీవద్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవాలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో మార్చి 1నుండి3 వరకు త్రయాహ్నిక దీక్షగా జీవద్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దేవాలయం నూతన రంగుల పాటు,విద్యుత్ అలంకరణలతో విరజిల్లుతుంది.వేద పండితులు దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మార్చి 1న ఉదయం 11 గంటలకు కలశస్థాపన,గణపతి పూజ,స్వస్తివాచనం,గోపూజ పంచగవ్యప్రాసన,దీపారాధన,రక్షాబంధనం,దీక్ష కంకణ,వస్త్రధారణ వాస్తు,నవగ్రహ,క్షేత్రపాలక పూజలతో పాటు అగ్ని ప్రతిష్ట,వాస్తు హోమం,నిర్వహించనున్నారు.అదే రోజు సాయంత్రం 6 గంటలకు మంటప ఆవాహన దేవతల పూజలు మూలమంత్ర జప హోమం తో పాటు జీవద్వజముకు జలాధివాసం నిర్వహించనున్నారు.మార్చి 2 ఆదివారం ఉదయం ప్రాతంకాలిక పూజలతో పాటు సాయంత్రం 6 గంటలకు జీవద్వజముకు ధాన్యాదివాసం,ఫల, పుష్ప,శయ్యాది వాస కార్యక్రమములు నిర్వహించనున్నారు.మార్చి 3 సోమవారం ఉదయం 10 గంటలకు రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య అనంత శ్రీ విభూషిత శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి కరకమలములచే జీవద్వజ యంత్ర ప్రతిష్టా మహోత్సవం నిర్వహించనున్నారు.ప్రతిష్ట సందర్భంగా జీవద్వజ యంత్ర స్థాపన,బింబస్థాపన,కళాన్యాసం,కళహోమం దృష్టి దేను దర్శనం,మహా పూర్ణాహుతి,కలశోద్వాసన మహదాశిర్వచనములు,తీర్థ ప్రసాద వినియోగం,అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు.జీవద్వజ పునర్ ప్రతిష్ట సందర్భంగా భక్తులు తమ ఇంటి ఆడపడుచులను ఆహ్వానించి నూతన వస్త్రములతో పండుగ వాతావరణంలో ఈ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొనాలని దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా,బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ లు తెలిపారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు పరిశోధనల పై నైపుణ్యం కలిగి ఉండాలి

### -పాఠశాల డైరక్టర్ వెంకటేశ్వరరావు



**మునగాల ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలంలోని ఆకుపాముల మాంటిసోరి ప్రైమరి స్కూల్ లో సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు సైన్స్ మ్యాస్ సంబంధించిన తయారు చేసి వాటిని ప్రదర్శించారు.పాఠశాల డైరక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పాఠశాల సందర్శించిన విద్యార్థుల తల్లిదండ్రులు, మేధావులు వాటిని చూసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తయారుచేసిన పరికరాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ

# రబీ ధాన్యం కొనుగోలు లో రైతులకు అండగా మిల్లర్స్ ఉండాలి...!



### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్
### - మిల్లర్స్ తో సమీక్ష సమావేశం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 28,( ప్రజాజ్యోతి ):** యాసంగి రబీ సీజన్ ధాన్యం కొనుగోలు లో రైస్ మిల్లర్స్ రైతులకు అండగా నిలవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) అన్నారు. శుక్రవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్ లో మిల్లర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి ధాన్యం కొనుగోలు లో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, గతంలో జరిగిన పొరపాట్లు తిరిగి తలేత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కేవలం వ్యాపార దృక్పథంతోటే కాకుండా రైతుల సంక్షేమం కోసం మిల్లర్స్ కూడా తమ వంతు సహకారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్ణాటక రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి, ఉపాధ్యక్షుడు గంట సంతోష్ రెడ్డి, గుడిపాటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# పాముకుంటలో బెల్ట్ షాపులకు వేలంపాట


- 2.51 లక్షలకు రెండు సంవత్సరాలు అగ్రిమెంట్
- మరెవరు అమ్మకూడదని తీర్మానం
- బొడ్రాయి పండుగ కోసమే ఈ కార్యక్రమన్న పెద్దలు

**రాజాపేట, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** రాజాపేట మండలంలోని పాముకుంట గ్రామంలో బొడ్రాయి పండుగ నిర్వహణ కోసం బెల్ట్ షాపుల వేలంపాట నిర్వహించారు. శుక్రవారం ఇట్టి విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఓ పార్టీకి చెందిన పెద్దమనిషి పాఠశాల సమీపంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఒక్కరే బెల్ట్ షాపు నడిపించుకోవాలని రెండు సంవత్సరాల కాల పరిమితి నిర్ణయిస్తూ గ్రామంలో ఉన్న 12 బెల్ట్ షాపుల, పెద్దలకు సమాచారం అందించి వేలం పాట పాడారు. సదరు పెద్దమనిషి స్వయంగా వేలం పాట పాడుతూ ఆయన కూడా పాటలో పాల్గొన్నారు. కొందరు వ్యక్తులు ఇట్టి విషయాన్ని వ్యతిరేకించినప్పటికీ, మరికొందరు వేలంపాటను మద్దతిస్తూ కొనసాగించారు. దీంతో 2 లక్షల 51 వేల రూపాయలకు సత్తయ్య అనే వ్యక్తి బెల్ట్ షాపు విక్రయించేందుకు వేలంపాట ద్వారా దక్కించుకున్నారు. ఇట్టి విషయాన్ని తీర్మానిస్తూ రెండు దఫాలుగా 60 వేల రూపాయలు అడ్వాన్స్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. ఇతరులు ఎవరు గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయించకూడదని హుకుం జారీ చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

# చివరి భూములకు నీరు అందడం లేదంటూ రైతుల ఆందోళన



**అనంతగిరి పిబ్రవరి 28( ప్రజా జ్యోతి)**చివరి పంట భూములకు నీరు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కష్టపడి పండించే పంటలు చేతికొచ్చే సమయంలో కండ్ల ముందే పంట పొలాలు ఎండిపోతుండడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారు.సాగర్ ఎడమ కాలువ నీటిని జనవరి 26వ తారీఖున నీళ్లు వదిలారని, మార్చి రెండవ తారీఖున తారీఖున బంద్ చేయనున్నారని దానితో రైతుల చివరి భూములకు నీళ్లు లేక ఇబ్బందులు పాలవుతున్నాను. కొంతమంది పెద్ద రైతులు వదిలిన నీటిని చివరి భూములకు అందకుండా తమ్మర కాలువకు నీళ్లు రానివ్వకుండా తూము కట్టి గొంద్రియాలకు మళ్ళిస్తున్నారని వాపోయారు. తమ్మర మేజర్ కాలవ పరిధిలోని పొలాలకు నీరు అందడం లేదంటూ పలువురు, రైతులు ఆరోపిస్తున్నారు. మేజర్ కాల్వ పరిధిలో దాదాపు 150 ఎకరాల వరి పైరు ఉందని నీరు సకాలంలో అందక పొలాలు పూర్తిస్థాయిలో ఎండిపోతున్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి నీటిని పొలాలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని , మరో ఐదు రోజులు సాగర్ కాలువ నీటిని వచ్చే విధంగా చూడాలని కోరుతున్నారు. ఐదు రోజులు గడువు పెంచితే కొద్దిగోప్ప పంట చేతికి వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.



# శ్రీ సోమేశ్వర శివజ్ఞాన పీఠాన్ని సందర్శించిన నల్లగొండ డిఎస్పి. శివరాం రెడ్డి.



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి):**మండల పరిధిలోని. ప్రసిద్ధ శివ క్షేత్రం. చెరువుగట్టు. గ్రామంలో. స్థాపించబడిన. శ్రీ సోమేశ్వర శివజ్ఞాన పీఠాన్ని. శుక్రవారం. సందర్శించిన నల్లగొండ డిఎస్పి. శివరాం రెడ్డి, నార్కెట్పల్లి. సీఐ. నాగరాజు, ముందుగా ఇటీవల ప్రతిష్టాపన చేసిన. శివలింగం దర్శించుకుని. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రాంగణం లో మొక్కను నాటారు అటు పిమ్మట శివజ్ఞాన పీఠాన్ని దర్శించుకుని . ప్రతి అమావాస్య రోజు నిర్వహించే,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించినారు. కార్యక్రమంలో. చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు, బ్రహ్మశ్రీ పోతులపాటి రామలింగేశ్వర శర్మ,సోమేశ్వర శివజ్ఞాన పేట అధ్యక్షురాలు. పోతులపాటి అరుణ. ధర్మాధికారి జయారపు రామకృష్ణ. నార్కట్పల్లి. బి ఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి,ముంత నరసింహ,సరాబు శ్రీనివాస్, ఇడుకుల్లా సంపత్, పసునూరి వెంకన్న,మహిళ భక్తులు సరాబు పద్మ,అర్ధం కృష్ణవేణి,గట్టు లీల, స్రవంతి,పెద్ద సంఖ్యలో అమావాస్య కు విచ్చేసిన భక్తులు, పాల్గొన్నారు.

# తాగునీరు, విద్యుత్ సమస్య రాకుండా అప్రమత్తంగా ఉండాలి

**ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అందించాలి**

**ఈ నెల 30 వరకు ఆయకట్టుకు సాగు నీటిని ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**వేసవిలో జిల్లాలో తాగునీరు, విద్యుత్తు, పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, ఇరిగేషన్ అంశాలపై శుక్రవారం రాత్రి ఆమె సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వేసవిలో గ్రామ పట్టణ ప్రాంతాలలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకూడదని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఆ విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమర్పించాలని, సమస్యాత్మక గ్రామాలను, మున్సిపల్ పట్టణ వార్డులను గుర్తించి సమర్పించాలని చెప్పారు. తాగునీటికి ఎక్కడైనా సమస్య ఏర్పడితే తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పత్రికలలో తాగునీటిపై వచ్చే వ్యతిరేక వార్తలు, సోషల్ మీడియాలో వచ్చే వార్తలకు తక్షణమే స్పందించాలని చెప్పారు. అలాగే విద్యుత్ కు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులు సైతం కార్యచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. మార్చి 30 వరకు నిర్దేశించిన ఆయకట్టుకు సాగు నీటిని ఇచ్చేందుకు ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు.అతను కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిపిఓ వెంకయ్య, ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లు, ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఘనంగా టైలర్స్ దినోత్సవం



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి)**బీ టైలర్ యాజమాన్యం ఆధ్వర్యంలో నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో శుక్రవారం టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలిలో కుట్టు మిషన్ సృష్టికర్త విలియం హావెల్స్ చిత్రపటానికి టైలర్స్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో శివ టైలర్ మేడిగ రమేష్? చేతన టైలర్ చిట్యాల శ్రీనివాస్? రమేష్ టైలర్స్ రమేష్? నవీన్ టైలర్స్ నవీన్ కుమార్? ఆదిమూలం శీను? వీరబాబు? రేణిగుంట్ల వరమ్మ? చిట్యాల పద్మ పాల్గొన్నారు

# పేద ప్రజల ప్రతినిధి కురుమిద్దె లింగయ్య

- ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు కోసం నిరంతరం పోరాడిన నేత
- ఘనంగా సిపిఐ నాయకుడు కురిమిద్దె లింగయ్య వర్ధంతి
- సిపిఐ నల్లగొండ, యాదాద్రి జిల్లాల కార్యదర్శులు నెల్లికంటి సత్యం, గోదా శ్రీరాములు



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి) :** దిగవంగత కురిమిద్దె లింగయ్య పేద ప్రజల ప్రతినిధిగా ఎదిగిన గొప్ప నాయకుడని సిపిఐ నల్లగొండ యాదాద్రి భువనగిరి జిల్లాల కార్యదర్శిలు నెల్లికంటి సత్యం గోదా శ్రీరాములు అన్నారు. నిత్యం పేద ప్రజల కోసమే పరితపించే వ్యక్తిగా కురిమిద్దె లింగయ్య గుర్తింపు పొందాడన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం కోతులాపురం గ్రామంలో కురుమిద్దె లింగయ్య రెండవ వర్ధంతి శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ విద్యార్థి నాయకునిగా సిపిఐ పార్టీలో పని చేస్తూ జిల్లా కార్యవర్గ సభ్యుని వరకు అంచలంచలుగా లింగయ్య ఎదిగాడన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎస్ఎల్బీసీ సొరంగ మార్గమే శరణ్యమని నమ్మి ప్రజా ఉద్యమాన్ని నిర్మించాడన్నారు. గ్రామ గ్రామాన పాదయాత్రలు చేస్తూ ప్రజలను కదిలించి ఎస్ఎల్బీసీ కోసం పోరాటం చేశాడన్నారు. రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ ఉద్యమంలో కురిమిద్ద లింగయ్య కీలకంగా వ్యవహరించాడన్నారు. పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూనే గ్రామ సర్పంచ్ గా ఎంపీటీసీగా గ్రామాభివృద్ధికి కృషి చేశాడు అని తెలిపారు. ప్రతినిత్యం ప్రజల కోసమే పనిచేశాడన్నారు. ఆయన లేని లోటు ఈ ప్రాంతంలో పూడ్చలేనిదని తెలిపారు. ప్రతి గ్రామంలో సిపిఐ పార్టీని బలోపేతం చేస్తూ ఉద్యమాన్ని నిర్మించడమే కొరిమిద్దె లింగయ్యకు అందించే ఘనమైన నివాళిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్, మండలాల కార్యదర్శిలు దుబ్బాక భాస్కర్, పల్లె శేఖర్ రెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, పొట్ట శంకరయ్య, ప్రజానాట్యమండలి నల్లగొండ, యాదాద్రి జిల్లాల అధ్యక్షులు బుడిగపాక జగన్, కలకొండ సంజీవ, నాయకులు కొండూరు విప్లవ్ ,పొట్ట సత్యం, ముత్యాల అంజయ్య, కొరిమిద్దె లింగయ్య, కుటుంబ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీ కొట్టిన బైక్.... ఒకరు మృతి, చిన్నారికి గాయాలు




**దామరచర్ల, ఫిబ్రవరి 28, ( ప్రజాజ్యోతి ):** దామరచర్ల మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నిలిచి ఉన్న లారీని ఢీకొని ఒకరు మృతి చెందగా,చిన్నారి గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా, చివ్వేంల మండలం, దురాజ్ పల్లి కి చెందిన దేవిశెట్టి నవీన్ (32) తన కూతురు చిన్నారి కావ్య (3) ను అతని తల్లీ లక్ష్మి మిరపకాయలు ఏరే ఎందుకు కూలీకి ఆంధ్రాలోని కారంపొడి కి వెళ్తూ తీసుకు వెళ్ళింది. కాగా మూడు రోజులుగా చిన్నారికి అనారోగ్యం గా ఉండటంతో నవీన్ బుక్ కబురు చేయడంతో, చిన్నారిని బైక్ పై ఎక్కించుకొని తిరిగి స్వగ్రామానికి బయలుదేరిన నవీన్ దామరచర్ల నుండి మిర్యాలగూడ వైపు వెళుతుండగా శాంతినికేతన్ స్కూల్ సమీపంలో ముందు వెళ్తున్న కంటైనర్ లారీ సడన్గా బ్రేక్ వేయడంతో ప్రమాదవశాత్తు బైక్ లారీని ఢీకొనడంతో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు చిన్నారిని ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించి 108 సిబ్బందికి సమాచారం అందించడంతో వారు క్షతగాత్రుని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే తీవ్ర గాయాలతో అతను మృతి చెందినట్లు డాక్టర్లు తేల్చారు. మృతుని భార్య గీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇంచార్జ్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

## క్రిష్ణవేణిలో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు




**రామన్నపేట 28 ఫిబ్రవరి ప్రజా జ్యోతి**మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో నేషనల్ సైన్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు విజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక, పర్యావరణ, భౌగోళిక, వాతావరణ సంబంధిత అంశాలపై వినూత్నమైన ప్రదర్శనలు రూపొందించి తమ ప్రతిభా నైపుణ్యాలను చాటుకున్నారు. విద్యార్థుల అద్భుత ప్రయోగాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్తమ సైన్స్ ప్రదర్శనలు చేసిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు మురళి, రషీద్, నరేష్, శ్రీనివాస్, ప్రవీణ్, జానకి, ఉమారాణీ, మహాలక్ష్మీ, లావణ్య, వినోద, ఫారియా, పూనమ్, విజయలక్ష్మి శ్రావణి, మమత, మానస, కరుణ తదితరులు పాల్గొన్నారు

## జీవితంలో సైన్ ఓక్క భాగం



**నిడమానూరు, ఫిబ్రవరి (28):**మానవుని జీవితంలో సైన్ ఓక్క భాగమని ప్రధానోపాధ్యాయులు వెంకట్ అన్నారు. శుక్రవారం నిడమనూరు మండలంలోని రాజన్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనందరం సైన్సై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో యాదయ్య, సుబ్బలక్ష్మీ, శ్రీదర్, సైదులు, రావు, గౌతమ్, లీల కుమారి, సింహద్రి, గణేష్. సుదారాణి విద్యార్థులు పాల్గోన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- పరీక్ష రాయనున్న 28722 మంది విద్యార్థులు
- జిల్లా వ్యాప్తంగా 57 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- కలెక్టర్ ఇలా త్రిపాఠి






**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:**నల్గొండ జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి కి తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ అంశాలపై శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, కమిషనర్ ఆఫ్ పోలీస్, మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణ విషయమై చేసిన ఏర్పాట్ల పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అడగాగా జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ మార్చి 5 నుండి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 28722 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందుకై జిల్లా వ్యాప్తంగా 57 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, పరీక్షల నిర్వహణ విషయమై ఈనెల 24న సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించామని, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధింపు, జిరాక్స్ కేంద్రాల మూసివేత, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లఏర్పాట్లన్నిటిని పూర్తి చేసామని, ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ సిఎస్ కు వివరించారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా ఏర్పాటు చేయనున్న పోలీస్ బందోబస్తు పై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ కాన్ఫిడెన్షియల్ మెటీరియల్, ప్రశ్నపత్రాలు ఏర్పాటు చేసే చోట పోలీసు భద్రత కు గార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల సందర్భంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తామని, ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేస్తామని, 144 సెక్షన్ ను కచ్చితంగా అమలు చేస్తామని, పరీక్ష రోజున జిరాక్స్ కేంద్రాలను మూసివేసే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు.

**ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు...**

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా అధికారులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ డివైస్ లను తీసుకు వెళ్లకుండా తనిఖీని కట్టుదిట్టం చేయాలని, అందరూ సమన్వయంతో పనిచేసి ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేకించి ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రథమ చికిత్స తో పాటు, ఓఆర్ఎస్ పాకెట్లు ఏర్పాటు చేయాలని, అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించాలని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, ఎవరు పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకు వెళ్లకుండా చూడాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని, ఎవరైనా వినికిడి లోపం ఉన్నవారికి స్త్రైకర్లను ఏర్పాటు చేయాలని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. సాధ్యమైనంతవరకు ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని, మార్చి 31 లోపు రెగ్యులరేషన్ చేసుకున్న వారికి 25 శాతం రిబేట్ ఇస్తున్న విషయాన్ని విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ ఆమిత్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు

## సూర్యాపేట జిల్లా శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే.



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):**సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ సునిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు విద్యతో పాటు సైన్స్ డే విభిన్న ఆలోచనలతో రకరకాల సైన్స్ ప్రయోగాలు చేయడం జరిగింది అని ఆయన అన్నారు విద్యార్థులు చేసిన ప్రయోగాలను చూడటానికి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు వారి స్నేహితులు పోటిపడ్డారు. ఈ కార్యక్రమంలోని విద్యార్థుల ప్రయోగాలు చూపరులను ఆకట్టుకోని,ఆలోచించేలా చేశాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా వచ్చిన డీ జీ ఎం సుధాకర్ ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతు విద్యార్థులలో ఉన్న ఉన్నత ఆలోచనలను, సృజనాత్మకతతో విభిన్నంగా వ్యక్తపరచడానికి సైన్స్ ఎక్స్ పో మంచి అవకాశం అని, ప్రతి విద్యార్థి కూడా ఇష్టంతో కష్టపడి ఉన్నత స్థాయిని చేరి తల్లిదండ్రులకు,గురువులకు,మంచి పేరు తెచ్చి ఆదర్శంగా ఉండాలని చెప్పారు. అందరిని ఆకట్టుకోని, ఉత్తమ ప్రయోగాలు చేసిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ ఆర్ ఐ సుజిత,జోనల్ కో ఆర్డినెటర్ నాగేంద్ర డీన్ నాగమల్లేశ్వరరావు, ఐ. పి. యల్. ఇన్ ఛార్జ్ నాగేశ్వరావు, సి. బ్యాచ్ ఇన్ ఛార్జ్ మంగిరెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**- డ్రైవర్ వెంకటయ్య ను సన్మానించిన కలెక్టర్**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**సుదీర్ఘ కాలం పాటు డ్రైవర్ గా సేవలందించి ప్రభుత్వ ఉద్యోగం నుండి పదవి విరమణ పొందిన డ్రైవర్ వెంకటయ్య సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కొనియాడారు. జిల్లా కలెక్టర్ కారు డ్రైవర్ గా పనిచేస్తూ శుక్రవారం పదవి విరమణ చేసిన వెంకటయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై వెంకటయ్యను శాలువా, పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పదని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వెంకటయ్య కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. కాగా వెంకటయ్య ముందుగా గృహ నిర్మాణ శాఖలో డ్రైవర్ గా పనిచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డ్రైవర్ గా సేవలందిస్తూ ప్రభుత్వ సర్వీస్ నుండి పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, సిపిఓ వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, జిల్లా కలెక్టర్ సిసి ప్రసాద్ రాజు, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పంతులు శీను, తదితరులు హాజరయ్యారు.

